# మహిళా సంక్షేమానికి పెద్దపీట..

- ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు
- బీఆర్ఎస్‌లో చేరిన 50 మంది కాంగ్రెస్ మహిళా నేతలు..
- లోక్‌సత్తాకు చెందిన 35 మంది నేతలు..
- బీఆర్ఎస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే కృష్ణారావు


ఎమ్మెల్యే కృష్ణారావు కృష్ణారావు సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్ పార్టీ మహిళా నేతలు

కేపీహెచ్‌బీ కాలనీ, నవంబర్ 13 : సీఎం కేసీఆర్ నాయకత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు, పేదలకు అండగా ఉంటూ చేయూతనందించిందని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. సోమవారం కేపీహెచ్‌బీ కాలనీ 3వ ఫేజ్ కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకురాలు బైరెడ్డి రాధికరెడ్డి ఆధ్వర్యంలో 50 మంది మహిళా కాంగ్రెస్ నేతలు ఎమ్మెల్యే కృష్ణారావు సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్‌ల నాయకత్వంలో పదేండ్ల కాలం రాష్ట్రంలో సుస్థిరమైన పాలన కొనసాగిందని, తద్వారా పలు అంతర్జాతీయ సంస్థలు రాష్ట్రంలో భారీగా పెట్టుబడులు పెట్టారని అన్నారు. వందలాది పరిశ్రమలు ఏర్పాటు కావడం వల్లే ఉద్యోగాలతో పాటు పరోక్షంగా వేలాది మందికి ఉపాధి లభించిందన్నారు. కాంగ్రెస్, బీజేపీ పాలిత రాష్ట్రాలలో కంపెనీలకు అమ్మకానికి పెడుతున్నారన్నారు. సీఎం కేసీఆర్ పాలలో అన్ని వర్గాల ప్రజలకు సమన్యాయం జరిగిందని.. ముఖ్యంగా మహిళలను రాజకియాలతో పాటు అన్ని రంగాలలో ఎంతో ప్రోత్సహించిందన్నారు. కూకట్‌పల్లిలో పార్కులు, క్రీడా ప్రాంగణాలు, కమ్యూనిటీహాళ్లు, డ్రైనేజీ, తాగునీటి వ్యవస్థల ఆధునీకరణ, రోడ్ల అభివృద్ధి, మోడల్ రైతుబజార్, మోడల్ మార్కెట్, ఫిష్ మార్కెట్, జీహెచ్ఎంసీ ప్లే గ్రౌండ్, ఇండోర్ స్టేడియం, స్విమ్మింగ్ పూళ్లను అభివృద్ధి చేశామని తెలిపారు. నగరంలో ఎక్కడ లేని విధంగా మహిళల కోసం ప్రత్యేక కమ్యూనిటీహాల్స్‌ను, పార్కులను అభివృద్ధి చేసినట్లు తెలిపారు. ఎన్నికలలో మహిళలందరూ బీఆర్ఎస్ పార్టీని ఆశీర్వదించాలని కోరారు. కార్యాక్రమంలో కో ఆర్డినేటర్ సతీశ్‌ఆరోరా, మాజీ కార్పొరేటర్ పగుడాల బాబురావు, ఉపేందర్‌రెడ్డి, తులసీరెడ్డి, జ్యోతిరావులు ఉన్నారు.

**బీఆర్ఎస్‌లోకి లోక్‌సత్తా నేతలు..**

సీఎం కేసీఆర్ నాయకత్వంలో జరిగిన అభివృద్ధి పేదలకు అందుతున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై వివిధ పార్టీల నేతలు బీఆర్ఎస్‌లో పార్టీలో చేరుతున్నట్లు ఎమ్మెల్యే కృష్ణారావు తెలిపారు. సోమవారం లోక్‌సత్తా పార్టీకి చెందిన షేక్ వాసీమ్, షేక్ అజీత్‌లతో పాటు 35 మంది పార్టీ నేతలు, కార్యకర్తలు కలిసి ఎమ్మెల్యే కృష్ణారావు సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పార్టీలో చేరిన నాయకులంతా బీఆర్ఎస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని కోరారు. సమాజంలో అన్ని వర్గాలకు సమప్రాధాన్యతనిస్తూ.. సమర్థవంతమైన పాలన అందించిన ఘనత సీఎం కేసీఆర్‌దని అన్నారు. ప్రజలంతా సుఖసంతోషాలతో జీవించాలంటే మరోసారి బీఆర్ఎస్ పార్టీని గెలిపించుకోవాలని అన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నేతలు ఉన్నారు.

కాంగ్రెస్, జనసేన నేతల

## మాయమాటలు నమ్మొద్దు

- అభివృద్ధిని కొనసాగించేందుకు.. బీఆర్ఎస్ పార్టీకి ఓటెయ్యాలి
- ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



కేపీహెచ్‌బీ కాలనీలోని వివిధ అసోసియేషన్ నేతల ఆత్మీయ సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కృష్ణారావు

కేపీహెచ్‌బీ కాలనీ, నవంబర్ 13 : హైదరాబాద్‌కు వివిధ ప్రాంతాల నుంచి ఉద్యోగం, వ్యాపారం, బతుకుదెరువు కోసం వచ్చిన ప్రజలంతా అన్నదమ్ముల్లా కలిసిమెలసి ప్రశాంతంగా జీవిస్తున్నామని.. కాంగ్రెస్, బీజేపీ, జనసేన పార్టీల నేతలు ప్రాంతాలుగా, మతాలుగా, వర్గాలుగా సమాజాన్ని విభజించి ఓట్ల కోసం రాజకీయాలు చేస్తున్నారని.. మాయమాటలతో ప్రజలను మభ్యపెడుతున్న పార్టీల మాటలను నమ్మొద్దని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కోరారు. సోమవారం కేపీహెచ్‌బీ కాలనీలో వివిధ కాలనీల వెల్ఫేర్ అసోసియేషన్ నేతలు కలిసి నిర్వహించిన ఆత్మీయ సమావేశంలో ఎమ్మెల్యే కృష్ణారావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ పదేండ్ల పాలనలో ప్రజలందరూ సుఖసంతోషాలతో జీవించారని తెలిపారు. రాష్ట్రంలో కులమత భేదాలు లేకుండా శాంతి భద్రతలు పటిష్టంగా ఉండటం వల్లే.. నగరంలో పెద్దపెద్ద కంపెనీలు పెట్టుబడులు పెడుతున్నారని తద్వారా ఉద్యోగ ఉపాధి అవకాశాలు పెరిగాయన్నారు. అన్నదమ్ముల్లా కలిసిమెలిసి జీవిస్తున్న ప్రజలు వద్ద చిచ్చుపెట్టేందుకు కాంగ్రెస్, బీజేపీ నేతలు కుట్రలు పన్నుతున్నారన్నారు. దేశంలోని కాంగ్రెస్, బీజేపీ పార్టీలు పాలిస్తున్న రాష్ట్రాలలో ప్రజలు కష్టాలు పడుతున్నారని.. గతంలో రాష్ట్రంలో కాంగ్రెస్ పాలనతో ప్రజలు పడ్డ కష్టాలు అందరికి తెలిసినవేనన్నారు. కాంగ్రెస్ పాలనలో కర్ఫ్యూలు, బాంబుదాడులుండేవని నేడు నగరంలో ప్రశాంత వాతావరణం కొనసాగుతుందన్నారు. ఎన్నికలలో బీజేపీ, జనసేన, కాంగ్రెస్ పార్టీలు కలిసి పనిచేస్తున్నాయని.. ఆ పార్టీల నేతలు ఎవరు కూడా ఒకరిపై మరొకరు విమర్శలు చేసుకోవడం లేదన్నారు. రాజకీయ అవసరాల కోసమే ఆ పార్టీలు వేరు వేరుగా బరిలో నిలిచాయని.. ఆ పార్టీల తీరును ప్రజలందరూ గమనించాలని కోరారు. ఎన్నికల వేళ ప్రజలు జాగ్రత్తగా ఉండాలని.. మయామాటలకు ఆగం కావద్దని కోరారు. ఇప్పటికే రెండు సార్లు ఎమ్మెల్యేగా ఆశీర్వదించిన ప్రజలందరూ కలిసి మరోసారి కారు గుర్తుకు ఓటేసి హ్యాట్రిక్ విజయాన్ని అందించాలని కోరారు. కార్యక్రమంలో కార్పొరేటర్ మందడి శ్రీనివాస్‌రావు, కో ఆర్డినేటర్ సతీశ్‌ఆరోరా, డివిజన్ అధ్యక్షుడు కృష్ణారెడ్డి, బీఆర్ఎస్ నేతలు ఉన్నారు.

# అభివృద్ధిని చూసి కారు గుర్తుకు ఓటెయ్యండి

కేపీహెచ్‌బీ కాలనీ, నవంబర్ 13 : కేపీహెచ్‌బీ కాలనీలో తాగునీటి కష్టాలను తీర్చి.. ప్రజా సమస్యలను పరిష్కరించిన మాధవరం కృష్ణారావును ఎమ్మెల్యేగా మరోసారి ఆశీర్వదించాలని కార్పొరేటర్ మందడి శ్రీనివాస్‌రావు ప్రజలను కోరారు. సోమవారం బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఎమ్మెల్యే కృష్ణారావు గెలుపు కోసం కార్పొరేటర్, బీఆర్ఎస్ పార్టీ నేతలు ఇంటింటికి తిరిగి ప్రచారం చేశారు. కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు కృష్ణారెడ్డి, సురేశ్‌రెడ్డి, సాయిబాబా చౌదరి, వెల్ఫేర్ అసోసియేషన్ నేతలు, మహిళా నేతలున్నారు.


కరపత్రాలు అందజేస్తూ కారు గుర్తుకు ఓటు వేయాలని ఓటర్లను కోరుతున్న కార్పొరేటర్ నర్సింహయాదవ్


కూకట్‌పల్లిలో ఇంటింటి ప్రచారంలో కారు గుర్తుకు ఓటేయాలని కోరుతున్న కార్పొరేటర్ సత్యనారాయణ


కేపీహెచ్‌బీ కాలనీ డైమండ్ ఎస్టేట్‌లో బీఆర్ఎస్ పార్టీకి ఓటేయాలని ప్రచారం చేస్తున్న కార్పొరేటర్ శ్రీనివాస్‌రావు

**కారు గుర్తుకు ఓటేయ్యండి**

మాధవరం కృష్ణారావు గెలుపు కోసం కారు గుర్తుకు ఓటేయాలని కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ కోరారు. శనివారం కూకట్‌పల్లి గ్రామంలోని పలు కాలనీలలో ఇంటింటికి ప్రచారం చేశారు. గ్రామంలోని ప్రజా సమస్యలన్నింటినీ పరిష్కరించి పేదలకు సంక్షేమ పథకాలు అందించిన కృష్ణారావును ఆదరించాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నేతలు వాసుదేవరావు, సంతోష్, ప్రభాకర్, బొట్టు విష్ణు ఉన్నారు.

**ఎమ్మెల్యే మాధవరం గెలుపు ఖాయం**

బాలానగర్, నవంబర్ 13: కూకట్‌పల్లిలో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు గెలుపు ఖాయమని అని ఓల్డ్‌బోయిన్‌పల్లి కార్పొరేటర్ ముద్దం నర్సింహయాదవ్ అన్నారు. సోమవారం డివిజన్ పరిధిలోని హస్మత్‌పేట నాగిరెడ్డికాలనీ, జాగృతి ఎన్‌క్లేవ్, ఆర్ఆర్‌టౌన్‌షిప్, మణికంఠకాలనీ, మల్లికార్జునకాలనీలలో పాదయాత్ర చేసి ఇంటింటికి వెళ్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావును అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. ఓల్డ్‌బోయిన్‌పల్లి డివిజన్‌లో ఎమ్మెల్యే కృష్ణారావు చేసిన వివిద అభివృద్ధి పనులను వివరించి కరపత్రాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో నాయకులు నరేందర్‌గౌడ్, మక్కల నర్సింగ్, సయ్యద్ ఎజాజ్, ఇర్ఫాన్, హరినాథ్, ఏనుగుల తిరుపతి, లలిత, రాజేశ్వరీ, వాసు యాదవ్, బుర్రి యాదగిరి, మట్టి శ్రీను, జహంగీర్, కమల్ మహిళలు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**బాలానగర్‌లో..**

అభివృద్ధి కోసం నిరంతరం పాటుపడుతున్న ఎమ్మెల్యే కృష్ణారావు గెలిపించాలని బాలానగర్ డివిజన్ కార్పొరేటర్ ఆవుల రవీందర్‌రెడ్డి ఓటర్లను కోరారు. సోమవారం నవజీవన్‌నగర్, గీతనగర్‌లలో పార్టీ శ్రేణులతో కలిసి ఇంటింటికి తిరుగుతూ కారు గుర్తుకు ఓటు వేయాలని ఓటర్లను కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, మహిళలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

**ఫతేనగర్‌లో..**

60 ఏండ్లలో కానీ అభివృద్ధి తొమ్మిదిన్నరేండ్లలో జరిగిందని ఫతేనగర్ డివిజన్‌లో కార్పొరేటర్ పండాల సతీశ్‌గౌడ్ అన్నారు. సోమవారం డివిజన్ పరిధిలోని శివశంకర్‌నగర్, ఆల్విన్ సొసైటీలలో ఇంటింటి తిరుగుతూ కారు గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావును అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, మహిళలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.


నవజీవన్‌నగర్‌లో కారు గుర్తుకు ఓటు వేయాలని కోరుతున్న కార్పొరేటర్ రవీందర్‌రెడ్డి


శివశంకర్‌నగర్‌లో ప్రచారంలో ఓటర్లకు అభివాదం చేస్తున్న కార్పొరేటర్ సతీశ్‌గౌడ్

## కూకట్‌పల్లిలో 26 నామినేషన్ల ఆమోదం..

12 నామినేషన్లు తిరస్కరణ

కేపీహెచ్‌బీ కాలనీ, నవంబర్ 13 : కూకట్‌పల్లి నియోజకవర్గంలో నామినేషన్ల పరిశీలన ప్రక్రియ ముగిసింది. సోమవారం ఎన్నికల రిటర్నింగ్ కార్యాలయంలో వివిధ పార్టీలు, స్వతంత్ర అభ్యర్థుల సమక్షంలో నామినేషన్ల పత్రాలను పరిశీలించారు. నిబంధనల మేరకు సక్రమంగా ఉన్న నామినేషన్లను ఆమోదించడంతో పాటు సరైన పత్రాలు సమర్పించని నామినేషన్లను తిరస్కరించడం జరిగిందని రిటర్నింగ్ అధికారి టి.శ్యాంప్రకాశ్ తెలిపారు. కూకట్‌పల్లి ఎమ్మెల్యే అభ్యర్థులుగా బరిలో నిలిచేందుకు 38 మంది నామినేషన్లు దాఖలు చేయగా నామినేషన్లను పరిశీలించిన పిమ్మట 26 మంది అభ్యర్థులు అర్హత పొందగా 12 మంది నామినేషన్లను తిరస్కరించడం జరిగిందని అధికారులు పేర్కొన్నారు.

## ఇంటింటి ప్రచారం..


ఓటర్లకు బీఆర్ఎస్ మ్యానిఫెస్టో అందజేసి ప్రచారం నిర్వహిస్తున్న కార్పొరేటర్ సబీహాబేగం

అల్లాపూర్,నవంబర్13: కూకట్‌పల్లిలో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు భారీ మెజార్టీతో గెలుపొందడం ఖాయమని అల్లాపూర్ కార్పొరేటర్ సబీహాబేగం అన్నారు. సోమవారం డివిజన్ పరిధిలోని పద్మావతినగర్‌లో పార్టీ శ్రేణులతో కలిసి కార్పొరేటర్ ఇంటింటికి వెళ్లి మ్యానిఫెస్టోను అందజేసి ప్రభుత్వం సంక్షేమ పథకాలను ఓటర్లకు వివరస్తూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు.